**పత్రికా ప్రకటన** తేది.29-01-2017.

# నగరంలో పలు చోట్ల 13 మంది ఆకతాయిలను అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు.

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్ధేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందాలలో కానిస్టేబుల్ స్థాయినుండి ఎస్.ఐ.స్థాయి వరకు ఉంటారు. ఈ బృందాలలో మహిళా పోలీసులతో పాటు పోలీసులు కూడా ఉంటారు. విజయవాడ నగరంలో 50 మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం మరియు నగరంలో సుమారు 64 సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించడం. ఈ ప్రదేశాలలో మహిళా రక్షక్ బృందాలు మహిళలపై ఈవ్‌టీజింగ్ మరియు ఏ ఇతర ఇబ్బంది కరమైన పరిస్థితులకు లోను చేసినా వెంటనే వారిని అదుపులోకి తీసుకోని వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్న విషయం విధితమే.

మహిళా రక్షక్ బృందాలు ఈ రోజు ది.29.01.2017న వివిధ ప్రాంతాలలో మహిళలను ఈవ్‌టీజింగ్ చేస్తున్న 13 మంది యువకులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరిలో ఇద్దరు మైనర్లు కాగా మిగిలిన వారు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు. వీరిలో నలుగురు విధ్యార్ధులు కాగా మిగిలిన వారు ప్రవేట్ ఉద్యోగాలు చేసుకునేవారు. వీరిలో కొందరు బైకులపై తిరుగుతూ రోడ్లమీద వెళుతున్న మహిళలను ఆసభ్య పధజాలంతో వారిని ఇబ్బందులకు గురిచేయడం. కొందరు బస్టాప్‌లలో, సినిమాహాల్లలో, రైల్వేస్టేషన్ సమీపంలో నిలబడిన మహిళను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరందరికి వారి తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఆ తరువాత వారిని ఈవ్ టీజింగ్ క్రింద కోర్టుకు పెట్టడం జరుగుతుంది. రెండో సారి పట్టుబడితే వారిపై నిర్భయా యాక్ట్ క్రింద కేసులు కట్టడం జరుగుతుంది. అప్పటికి వారు అలవాట్లు మానక మహిళలను ఇబ్బంది పెడితే వారిపై సస్పెక్ట్ షీట్ లేదా రౌడీషీట్ తెరవడం జరుగుతుంది.

గత రెండు రోజులలో డయల్ 100కు పలు చోట్ల ఈవ్ టీజింగ్ జరుగుతుందని కొందరు మహిళలు ఫోన్లు చేసి తెలుపుతున్నారు. ఈ విధంగా కూడా వీరిలో కొందర్ని అదుపులోనికి తీసుకున్నాము. అంతే కాకుండా సర్వీస్ బస్సులలో ఈవ్ టీజింగ్ జరుగుతున్నట్లు డయల్ 100కు కాల్స్ వచ్చినాయి. మహిళా రక్షక్ వారు ఆ సర్వీస్ బస్సు చేరుకునేలోపు వారు జారుకున్నారు. ఇక ముందు అటువంటివి జరుగకుండా ఇంకా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

అంతేకాకుండా రేపటి నుండి కళాశాలలకు వెళ్ళి ఈవ్ టీజింగ్ చేయడం వల్ల కలిగే అనర్ధాలు , ఈవ్ టీజింగ్ చేసిన వారిపై ఎటువంటి కేసులు పెడతారు మరియు 2013వ సంవత్సరంలో ఈవ్ టీజింగ్‌పై వచ్చిన చట్టాల మరియు శిక్షలు వంటి విషయాలపై ప్రతి కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు చేపడతాము. మన నూతన రాజధాని అయిన విజయవాడను ఉమెన్ సేఫ్ సిటీగా తీర్చిదిద్దాలన్నదే విజయవాడ పోలీసుల ముఖ్య లక్ష్యం.

---xx---